# ఎన్నికల ఫిర్యాదుల కోసం 9381082501

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**టీ మీడియా జనవరి 29, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు--2026ను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లుకలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఎంసిఎంసి అంశాలు, ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 23
సంచిక : 131
పేజీలు : 4

శుక్రవారం, జనవరి 30, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




**-ఉమ్మడి జిల్లాలో 17 మున్సిపాలిటీలు**

**వ్యూహారచనలో ప్రధాన పార్టీలు**

## పుర పోరులో

# గెలిచేదెవరో..?



**ముస్సిపల్ ఎన్నికలకు నోటిఫికే షన్ విడుదలైన నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ కూడా బుధవారం నుండే ప్రారంభం కావడంతో మున్సిపల్ ఎన్నికలు వేడెక్కాయి. నామినేషన్లకు గడువు కేవలం మరో రెండు రోజులే ఉండడంతో అన్ని రాజకీయ పార్టీలకు అభ్యర్థులను ఖరారు చేయడం కొంతమేర పూర్తవగా మిగిలినవి తలకు మించిన భారంగా మారిపోయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్తో పాటు 17 మున్సిపాలిటీలు ఉండగా, ఒక్క నకిరేకల్ మున్సిపాలిటీ మినహా మిగతా మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి.**

**టీ మీడియా,జనవరి29, సూర్యాపేట:**
నల్లగొండ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను గెలిపించుకునేందుకు అన్ని పార్టీలు సమయతనవుతున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల అధికంగా ఉండడంతో ఆ పార్టీకి రెబెల్స్ బెడద పొంచి ఉంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టి పోటీనిచ్చిన బీఆర్ఎస్ సైతం మున్సిపాలిటీలలో అధిక స్థానాలను సాధించేందుకు తగిన ప్రణాళికలను తయారు చేస్తుంది.దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ పార్టీల మధ్య గట్టి పోటీనే నెలకొనే అవకాశం ఉంది. కొన్ని మున్సిపాలిటీలలో పలు వార్డుల్లో బీజేపీ, సీపీఎం పార్టీల

మిగతా 3లో



## 1592 కేజీల గంజాయి దహనం

**టీ మీడియా జనవరి 29, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలోని 08 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజిల నిషేధిత గంజాయిని బుధవారం మరియు గురువారం రెండు రోజుల పాటు తల్లాడ మండలం గోపాలపేట లోని బయో డిస్పోజల్ ప్లాంట్ పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో సభ్యులైన పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని

మిగతా 3లో

## ప్రశాంతమైన వాతావరణంలో

# నామినేషన్ల స్వీకరణ

**-అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**టీ మీడియా,జనవరి29, ఖమ్మంరూరల్**
:ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్ధులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే

మిగతా 3లో



## కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**-- డీఎస్పీ ఆర్.సతీష్ కుమార్**

**టీ మీడియా,జనవరి29, అశ్వారావుపేట:**అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది అని పాల్వంచ డీఎస్పీ ఆర్.సతీష్ కుమార్ అన్నారు. అశ్వారావుపేట లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆయన బుధవారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం నామినేషన్ సెంటర్ల పరిసర ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు, రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాల ఏర్పాటు,మెటల్ డిటెక్టర్ల వినియోగం వంటి అంశాలపై డీఎస్పీ అధికారులతో సమీక్షించారు. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఎలాంటి గందరగోళం, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.విలేకర్లతో మాట్లాడుతూ అశ్వారావుపేట

మిగతా 3లో



## భద్రాచలం రామయ్య

# హుండీ లెక్కింపు

**టీ మీడియా ,జనవరి 29, భద్రాచలం టౌన్ :** భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం ను 271 మంది స్వచ్ఛంద సేవకుల చే నిర్వహించారు. దేవస్థాన ప్రాంగణంలోని చిత్రకూటమండపంలో నిర్వహించిన హుండి లెక్కింపులో దేవస్థానానికి రూ.2,31,31,984 ఆదాయం వచ్చింది. బంగారం 56 గ్రాములు, వెండి 1400 గ్రాములు, అమెరికన్ డాలర్లు 544, ఓమాన్ 100, రియాల్స్ 02, మలేషియా 02, సింగపూర్ 10, ఆస్ట్రేలియా 25, యూరప్ 30, సౌత్ ఆఫ్రికా 750, కెనడా 10, పిలిపియన్స్ 100, థాయిలాండ్ 20, నైజీరియా 2400, కెన్యా 100, యూఎఈ 105, ఓమన్ బైజా 100 వచ్చాయి. ఈ హుండి లెక్కింపు చివరగా నవంబర్ 19, 2025 న

మిగతా 3లో



## పురపాలక ఎన్నికల మీడియా కేంద్రం

**-ప్రారంభించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా జనవరి 29, ఖమ్మం:** కలెక్టరేట్ మొదటి అంతస్తు, ఎఫ్-3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె. ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## సీపీఐ(ఎం) గెలుపు ఖాయం

**-కొక్కెరపాటి పుల్లయ్య**

**టీ మీడియా,జనవరి29, అశ్వారావుపేట** :అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు కౌన్సిలర్‌గా సీపీఐ(ఎం) అభ్యర్థి తగరం నిర్మల గెలుపు ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సీపీఐ(ఎం) అభ్యర్థిని గా తగరం నిర్మల గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులు ఆంగోతు వెంకటేశ్వరరావు, ఎం. జగన్మోహన్ రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ, అశ్వారావుపేట ప్రజల సమస్యలను మున్సిపాలిటీలో చర్చించి పరిష్కరించాలంటే ప్రజల తరపున నిజమైన ప్రతినిధులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ మద్దతుతో 21 వ వార్డులో పోటీ చేస్తున్న తగరం నిర్మల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకురాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బి. చిరంజీవి, మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు గంగరాజు, మడిపల్లి వెంకటేశ్వరరావు, నార్లపాటి రవిబాబు, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న తగరం నిర్మల ఐద్వా అశ్వారావుపేట డివిజన్ నాయకురాలిగా కొనసాగుతున్నారు. గతంలో జెడ్పీటీసీ సభ్యురాలిగా పోటీ చేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం సీపీఐ(ఎం) మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### ప్రశాంతమైన వాతావరణంలో

అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెన్స్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని, గుంపులుగా చేరి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించ రాదని హెచ్చరించారు. అనుమతి లేకుండా ర్యాలీలు, నినాదాలు, శబ్ద కాలుష్యం సృష్టించే చర్యలను సహించబోమని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టంగా తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించి ఎన్నికల నిర్వహణను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సైలు యాయాతి రాజు, అఖిల, ఇతర పోలీస్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి వినతి



**-పత్రం సమర్పించిన సర్పంచ్ , ఉప సర్పంచ్**

**టీ మీడియా,జనవరి 29, అశ్వాపురం:** జిల్లా పంచాయతీ అధికారిని అశ్వాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లు కలసి అశ్వాపురం గ్రామపంచాయతీకి కావలిసిన అదనపు ట్రాక్టర్, గ్రామపంచాయతీ బిల్డింగ్ స్థలం, వారంతపు సంతకు స్థలం మరియు గ్రామపంచాయితీ అదనపు సిబ్బంది కొరకు మెమొరాండం ఇవ్వనైనది. మెయిన్ రోడ్డుకు ఇరువైపుల సుమారుగా నూట అరవై దుకాణములు కలవు. గ్రామ పంచాయితీ పెద్దది కావడం వలన ఇంటింటికి చెత్త సేకరణ చేయుటకు ఉన్న ఒక ట్రాక్టర్ ద్వారా సాధ్యం కావడం లేదు అని. గత రెండు సంవత్సరాలు గా గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు లేక సుమారు నూట నలభై వీధులలో తడి చెత్త, పొడి చెత్త, కు ఊర్లో ఉన్న చెత్త చెదారం, ముళ్ళ కంపలు, పెంట దిబ్బలు మొదలగు వాటి వల్ల పారిశుద్ధ్యం చేయుటకు బాగా ఇబ్బంది అవుతుంది. అని గ్రామపంచాయితీకి అదనపు ట్రాక్టర్ ,ట్రాలీ మరియు అదనపు సిబ్బంది ఐదు గురుని నియమించడం కొరకు డీపీఓ కి మెమొరాండం అందించడం జరిగింది.

అశ్వాపురం మేజర్ పంచాయతీ కావున సంవత్సరానికి వారం వారం సంత ద్వారా రూ. ఆరు లక్షల రూపాయలు గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుంది. కానీ ఇట్టి నిర్వహించే వారపు సంత అశ్వాపురం ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డుకు ఇరువైపులా కలదు. ఇట్టి వారంతపు సంతకు సరైన స్థలం లేకపోవడం వల్ల రోడ్డు పై వచ్చే పోయే వాహనాలకు రైతులకు, పాడె పశువులకు, ప్రభుత్వం ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతూ ఎన్నో యాక్సిడెంట్లు కు గురి అవుతున్నాయి అని తెలియజేయడం జరిగింది. గ్రామపంచాయతీ భవనం అప్పటి ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రివర్యులు శ్రీ జలగం వెంగళ రావు గారు పంతొమ్మిది వందల డెబ్బై వ సంవత్సరం లో అనగా యాభై ఐదు సంవత్సరాల క్రితం అప్పటి గ్రామ జనాభా ప్రకారం గ్రామ పంచాయతీని చిన్న చిన్న గదులతో బిల్డింగ్ ను నిర్మించడం జరిగింది. ఇప్పుడు అట్టి గ్రామపంచాయతీ బిల్డింగ్ శిథిలావస్థలో ఉండి అనేక సార్లు బిల్డింగ్ ను మరమత్తులు చేసిన కూడా స్లాబ్ పెచ్చులు రాలి మీద పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న జనాభా ఇరవైవేలు పైన కలిగి ఉన్నారు. సదరు అశ్వాపురం లో వివిధ ప్రభుత్వస్థలాలు. ఆర్ అండ్ బి ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్,వెటర్నరీ హాస్పిటల్, ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఖాళీ స్థలాలను డిపిఒ కి చూపించడం జరిగింది. ఇట్టి విషయాలు అన్నిటిని త్వరగా పరిష్కరిస్తానని డి పి ఓ చెప్పడం జరిగింది.

# క్రీడారంగంలోనూ రాణించాలి



**-ఎంపీడీవో రురావత్ రమాదేవి**

**టీ మీడియా,జనవరి29,బోనకల్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలోనూ రాణించాలని ఎంపీడీవో రురావత్ రమాదేవి కోరారు ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని మండల విద్యాశాఖ అధికారి గ్రామాల పుల్లయ్య కోరారు ఓటమి గెలుపుకు బాటలు వేస్తుందని బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 2 ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 మండల స్థాయి పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఖో ఖో కోర్టును బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కబడ్డీ కోర్టును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు ప్రారంభించారు. కబడ్డీ పోటీలను ఒకవైపు ఎంపీడీవో రమాదేవి మరొకవైపు బోనకల్ సర్పంచ్ జ్యోతి కూతకు వెళ్లి పోటీలను ప్రారంభించారు. దీంతో క్రీడాకారులలో వారు ఉత్సాహాన్ని నింపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని అటువంటి వారికి ఈ పోటీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వారు ఈ అవకాశాన సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని అప్పుడే క్రీడాకారుడు నైపుణ్యత గొప్పతనం తెలుస్తుందన్నారు. క్రీడారంగంలో రాణించగలిగిన వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు ఖో ఖో, కబడ్డీ పోటీలను,రెండవ రోజు వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు జట్లు డివిజన్ స్థాయిలో డివిజన స్థాయిలో విజయం సాధించిన జట్లు జిల్లాస్థాయిలో ఆడవలసి ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు, జిల్లా స్థయి పోటీలు జిల్లా కేంద్రంలో 9 నుంచి 12 వరకు జరుగుతాయన్నారు. ఏ పోటీలోకి దిగిన ఓడిపోయినంత మాత్రాన కృంగిపోవాల్సిన అవసరం లేదని అది విజయానికి బాట వేస్తుందని బానోతు జ్యోతి బోనకల్ ఉపసర్పంచ్ బానోత్ కొండ అన్నారు. పోటీ పడటం అనేది అనివార్యం అన్నారు. ఆ పోటీలో విజయం సాధించడానికి తమ శక్తి, ఇత్తులను సామర్థ్యాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. క్రీడలలో శారీరిక దారిద్ర్యం శారీరక పటిష్టత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ సీతానగరం సర్పంచ్ కొమ్మగిరి బిక్షమయ్య, వివిధ ఉన్నత పాఠశాలల పీడీలు ఇమ్మడిశెట్టి నారాయణ, కనకరాజు సత్యానందం, మహమ్మద్ నవీద్ పాషా, కంభం శ్రీనివాసరావు, రమాదేవి, హర్షిత, విష్ణు, వివిధ పాఠశాలల నుంచి క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకై పటిష్ట చర్యలు

**- గంజాయి పై ప్రత్యేక నిఘా**

**-వైరా ఏసిపి సారంగపాణి**




**టీ మీడియా,జనవరి29, మధిర :** అంతరాష్ట్ర సరిహద్దు కలిగిన సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల విషయమై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వైరా ఏసిపి సాదుల సారంగపాణి తెలిపారు. గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న నామినేషన్ దాఖలు కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆ ప్రాంతంలో పోలీస్ బందోబస్తును స్వయంగా ఆయన మధిర సీఐ దోమల రమేష్ తో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఆయనకు స్టేషన్ ఎస్హెచ్ఓ ఎస్ఐలు ఇతర సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ను కలిసిన విలేకరులతో చిట్ చాట్ గా మాట్లాడుతూలి మధిర టౌన్ రూరల్ సర్కిల్ అంతరాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నాయని దీని ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిషేధిత గంజాయి ఇతర మత్తు పదార్థాలు తరలించే అవకాశం తో పాటు రైల్వే కారిడార్ ద్వారా నేరస్తులు చోరీలకు నేరాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని, దీనికై ప్రత్యేకంగా సరిహద్దుల వద్ద పట్టిష్టమైన నిఘా ను ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోలింగును ముమ్మరం చేస్ చేస్తున్నట్లు టలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అక్రమ కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిష్టమైన ప్రణాళికతో సిబ్బందిని వినియోగించడం జరుగుతుందని తెలిపారు. మధిర ప్రాంతం చారిత్రాత్మకమైన ప్రాంతంగా ఉన్నదని గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఉన్న యువతలో క్రీడలు ఉన్నత విద్యల పట్ల అవగాహన కల్పించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే విధంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునే విధంగా పోలీస్ శాఖ ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను దూరం చేసే విధంగా గంజాయి రహిత సబ్ డివిజన్ గా నిలిపేందుకు కృషి చేస్తానని ఎసిపి సారంగపాణి తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ చేపడుతున్న విధి నిర్వహణ బాధ్యతలలో అన్ని వర్గాల ప్రజలు వారి దృష్టికి వచ్చిన నేరసంబంధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించి సహకరించాలని ఏసిపి కోరారు.



## జోనల్ అధికారులది క్రియాశీల పాత్ర

**-కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**టీ మీడియా,జనవరి29,సూర్యాపేట:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన జోనల్ అధికారులు,ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి ,వి ఎస్ టి, వ్యయ పరిశీలికుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొనీ మాట్లాడారు. ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముంద స్తు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకుని శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులపై ఉందన్నారు. అలాగే వెయ్యి పరిశీలకులు కూడా అప్రమత్తంగా ఉంటూ ఎక్కడ ఏ విధమైన ఇబ్బంది కలక్కుండా చూడాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యయ పరిశీలకుల నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్ రమేష్, జోనల్ అధికారులు,ఎఫ్ ఎస్ టి, వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు.

### పురపోరులో

ప్రభావం అధికంగానే ఉంటుందనడంలో సందేహం లేదు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ జెండా గుర్తుపై జరగనున్న నేపథ్యంలో పార్టీల బలాబలాలు తోడవ్వనున్నాయి. దీంతో పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే.. మున్సిపల్ ఎన్నికలు కాస్త డిఫరెంట్గా ఉండనున్నాయని చెప్పొచ్చు..

**17 మున్సిపాలిటీలు ఇవే..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్తోపాటు మిర్యాలగూడ, చిట్యాల, చండూరు, నందికొండ, హాలియా, దేవరకొండ మున్సిపాలిటీలు ఉండగా, సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, మోత్కూరు, చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లిలు ఉన్నాయి.

అయితే నకిరేకల్ మున్సిపాలిటీ పాలకవర్గంకు మే 6 వరకు సమయం ఉన్నందున ఎన్నికలు జరగడం లేదు. మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీల పరిధిలోనీ 162 వార్డుల్లో సగం సీట్లను మహిళలకు కేటాయించారు. పరిధిలో 6,68,455 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 3,23,613 మంది పురుష ఓటర్లు, 3,44,713 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

**గట్టిపోటీ ఇవ్వనున్న బీఆర్ఎస్**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సుమారు సగం నియోజకవర్గాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టిపోటీనిచ్చింది. పంచాయతీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ కు కొంత ఆశాజనకంగా రావడంతో పార్టీ శ్రేణులకు మంచి జోష్ ను ఇచ్చింది. దీంతో అప్పటివరకు అంటిముట్టనట్టుగా తిరిగిన బీఆర్ఎస్ నాయకులంతా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించారు. దీనికితోడు ఈ మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తుపై ఉంటున్న నేపథ్యంలో తమకు కలిసి వస్తుందని మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ క్యాడర్ గంపెడాశలు పెట్టుకుంది.

**అక్కడ కాంగ్రెస్‌కు కలవరమే.**

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కాంగ్రెస్ కు బీఆర్ఎస్ గట్టి పోటీచేనిచ్చిందని అర్థమవుతుంది. జిల్లాలో 6 మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో బీఆర్ఎస్ కొంత బలంగా ఉండడంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం గట్టి పోటీని ఇచ్చేందుకు సిద్ధమవుతుంది. ఇది కాంగ్రెస్ పార్టీకి కొంత కలవరపెట్టే విషయమైనప్పటికీ ఇక్కడ మున్సిపాలిటీ ఎన్నికలలో బీఆర్ఎస్ను చావు దెబ్బ కొట్టేందుకు అధికార పార్టీ నాయకులు వ్యూహరచనలు చేస్తున్నారు.అలాగే సూర్యాపేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీలో సైతం వర్గాలు ఉన్నాయంటూ ప్రచారం సాగుతుంది. ఇదే బీఆర్ఎస్ కు కలసివస్తుందంటూ ఆ పార్టీకి చెందిన నాయకులు చర్చించుకుంటున్నారు. అయితే ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు మాత్రం మరోసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వొద్దన్న లక్ష్యంతో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేయడంతో పాటు అందరూ ఏకమై తగిన వ్యూహరచనలు చేస్తున్నట్టు విశ్వసినియంగా తెలుస్తుంది. దీంతో ఉమ్మడి జిల్లాలో పురపోరు ఆసక్తికరంగా మారనుంది.

.

# పకడ్బందీగా మేడారం మహా జాతర

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**టీ మీడియా,జనవరి29, హైదరాబాద్:** మేడారం మహా జాతర పకడ్బందీగా కొనసాగుతుందని, సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితెలిపారు. గురువారం ఉదయం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేడారం జాతర ఏర్పాట్లను బైకులపై జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. మేడారం జంపన్న వాగు వద్ద భక్తుల స్నానాలకు గల ఏర్పాట్లను, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యం స్వయంగా తిరిగి పరిశీలించిన మంత్రి పొంగులేటి అధికారులకు పలు సూచనలు చేశారు. జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే మహా జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చే దిశగా తప్పిపోయిన వ్యక్తుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేడారం మహా జాతర సందర్భంగా పారిశుధ్య చర్యలు కట్టుదిట్టంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. జాతరలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుందని వెల్లడించారు. మేడారం పరిసరాలతో పాటు భక్తుల దర్శనానికి వెళ్లే అన్ని సెక్టార్లలో పరిశుభ్రత పాటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అమ్మవారి గద్దెల వద్ద శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగిందన్న మంత్రి పొంగులేటి అధికారుల నిరంతర పర్యవేక్షిస్తూ గద్దెల వద్ద బెల్లం, భక్తులు సమర్పించే మొక్కులు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని సూచించారు.

## రెండో రోజు 58 నామినేషన్ లు దాఖలు

**అధికంగా బీఆర్ఎస్ 22**



**టీ మీడియా,జనవరి29, అశ్వారావుపేట:**మున్సిపాల్టీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ స్వీకరణ రెండో రోజు గురువారం అశ్వారావుపేట లో 22 వార్డులకు 56 మంది కౌన్సిలర్ అభ్యర్థులు నుండి 58 నామినేషన్ లు అందినట్లు ఎన్నికల జిల్లా సహాయ అధికారి,అశ్వారావుపేట కమీషనర్ బి.నాగరాజు తెలిపారు. మొదటి రోజు బుధవారం 22 వార్డులకు ముగ్గురు కౌన్సిలర్ అభ్యర్థులు నుండి మూడు నామినేషన్ లు అందాయని,గత రెండు రోజులకు మొత్తం 56 మంది నుండి 58 నామినేషన్ లు దాఖలు అయ్యాయని తెలిపారు.ఇందులో బీఆర్ఎస్ నుండి 22, ఐ.ఎన్.సీ(ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) నుండి 18,ఏడీ ఆర్పీ(అలయన్స్ డెమోక్రటిక్ రిసోర్స్ పార్టీ) నుండి 7,ఇండిపెండెట్స్(స్వతంత్రులు) నుండి 6,బీజేపీ నుండి 6,సీపీఐ(ఎం) నుండి 2,ఆర్ఎల్డీ (రాష్ట్రీయ లోక్ దళ్ ) నుండి 1 చొప్పున మొత్తం 58 నామినేషన్ లు అందినట్లు ఆయన తెలిపారు.




## ఎవ్రీ చైల్డ్ రీడ్‌లో గేట్ కారేపల్లి ప్రాథమిక పాఠశాల ఆదర్శం

**ప్రధానోపాధ్యాయురాలు వై. రాధ కృషి**



**టీ మీడియా,జనవరి29, సింగరేణి (కారేపల్లి):**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 100 శాతం ఇంగ్లీష్ చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో అమలవుతున్న ఎవ్రీ చైల్డ్ రీడ్' కార్యక్రమంలో సింగరేణి మండలం గేట్ కారేపల్లి ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా నిలిచింది. విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపులో అంకితభావంతో పనిచేసిన ప్రధానోపాధ్యాయురాలు వై. రాధ ను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి సన్మానించడం ఆమె కృషికి నిదర్శనంగా నిలిచింది. తరగతి గదిలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, రోజువారీ రీడింగ్ ప్రాక్టీస్, ఇంగ్లీష్ పట్ల భయం తొలగించే బోధన విధానాలతో ఆమె పాఠశాలను జిల్లాలోనే ముందంజలో నిలబెట్టారు. ఖమ్మం జిల్లా భక్త రామదాసు కలక్షేత్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని చేతుల మీదుగా వై. రాధకు ఘనంగా సన్మానం జరిగింది.

**ఎంఈఓ జయరాజు కీలక పాత్ర**

ఈ విజయానికి వెన్నుదన్నుగా నిలిచింది సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు అని ఉపాధ్యాయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఎవరీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని మండలంలో పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఉపాధ్యాయులకు నిరంతర మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తూ ఫలితాలు సాధించేలా ఆయన కీలక పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లాలో ఎంపికైన నాలుగు పాఠశాలల్లో గేట్ కారేపల్లి పాఠశాల ఒకటిగా నిలవడం పట్ల ఎంఈఓ జయరాజు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయం ఉపాధ్యాయుల సమిష్టి కృషికి నిదర్శనమన్నారు.



## ముగిసిన సీఎం కప్ క్రీడలు

**నియోజక వర్గం స్థాయికి ఎంపికలు**

**టీ మీడియా,జనవరి29, అశ్వారావుపేట:**సీఎం కప్ మండల స్థాయి క్రీడలు బుధవారంతో ముగిసాయి. పెద్దవాగు ప్రాజెక్ట్ గిరిజన సంక్షేమ శాఖ బాలురు ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు బాలురు విభాగంలో వాలీ బాల్ క్రీడల్లో అశ్వారావుపేట క్లస్టర్ విన్నర్ గాను,కావడి గుండ్ల క్లస్టర్ రన్నర్ గాను నిలిచాయి. బాలికల విభాగంలో కావడి గుండ్ల క్లస్టర్ విన్నర్ గా,అశ్వారావుపేట రన్నర్ గా నిలిచింది. ఖో ఖో క్రీడలో బాలికల విభాగంలో కావడిగుండ్ల క్లస్టర్ విన్నర్ గా,అశ్వారావుపేట రన్నర్ గా నిలిచాయి. బాలురు విభాగంలో అశ్వారావుపేట విన్నర్ గా,మామిళ్ళవారిగూడెం రన్నర్ నిలిచాయి.కబడ్డి బాలురు విభాగంలో మామిళ్ళవారిగూడెం విన్నర్ గా,అశ్వారావుపేట రన్నర్ గా నిలిచాయి. 18 సంవత్సరాల పైబడిన వారిలో వాలీ బాల్ క్రీడల్లో బాలురు విభాగంలో కావడి గుండ్ల విన్నర్ గా,అశ్వారావుపేట రన్నర్ గా నిలిచాయి. ఖో ఖో క్రీడలో బాలికల విభాగంలో కావడి గుండ్ల విన్నర్ గా,అశ్వారావుపేట రన్నర్ గా నిలిచాయి. కబడ్డీ బాలికల విభాగంలో అశ్వారావుపేట విన్నర్ గా,కావడి గుండ్ల రన్నర్ గా నిలిచాయి. విజేతలకు తహశీల్దార్లు సీహెచ్వీ రామక్రిష్ణ,ఎంపీడీఓ అప్పారావు,ఎంఈఓ ప్రసాదరావు లు ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలను అందించారు.

## జాతరకు వెళ్లే ఆర్టీసీ సిబ్బందికి భోజనాల పంపిణీ



**టీ మీడియా,జనవరి29, పాల్వంచ:** మేడారం జాతర సందర్భంగా పాల్వంచ నుంచి మేడారం వెళ్లే ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు, సిబ్బందికి గురువారం భోజనం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచ బస్టాండ్ నుండి మేడారం జాతరకు వెళ్ళు వారికి అక్కిరెడ్డి శ్రీనివాసరావు ( రేగళ్ల శ్రీను) పాల్వంచ బస్టాండ్ లో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ వద్ద 50 మంది ఆర్టీసీ సిబ్బందికి భోజనాల పొట్లాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్న సూక్తిని కొంతవరకైనా నేను పాటించాలని దృక్పథంతో వీరికి భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ ఎం రామ్ కుమార్ సిబ్బంది మరియు ఆర్టీసీ రిటైర్ ఎస్ ఎం ఇజ్రాయిల్ లింగయ్య సామాజిక సేవ కార్యకర్త యడ్లపల్లి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.